# Joint Press Release of the 12th round of India-China Corps Commander Level Meeting

August 02, 2021

# భారత్-చైనా 12వ విడత కోర్ కమాండర్ స్థాయి సమావేశానికి సంబంధించి ఉమ్మడి పత్రికా ప్రకటన

ఆగస్ట్ 02, 2021

భారత్-చైనా మధ్య 12వ విడత కోర్ కమాండర్ స్థాయి సమావేశం, భారత్ వైపున ఉన్న చుషుల్-మోల్డో సరిహద్దు భేటీ పాయింట్ వద్ద జరిగింది. జులై 14న దుషాంబేలో భారత్ మరియు పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా విదేశాంగ మంత్రుల భేటీ, అలాగే జూన్ 25న భారత్-చైనా సరిహద్దు వ్యవహారాల సంప్రదింపులు మరియు సమన్వయ కార్యాచరణ యంత్రాంగానికి (డబ్ల్యూఎంసీసీ) సంబంధించిన 22వ సమావేశానికి కొనసాగింపుగా ఈ తాజా విడత సమావేశం చోటుచేసుకుంది.

భారత్-చైనా సరిహద్దు ప్రాంతాలకు చెందిన పశ్చిమ సెక్టార్‌లోని లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్ఏసీ) వెంబడి బలగాల ఉపసంహారణకు సంబంధించిన మిగిలి ఉన్న సమస్యల పరిష్కారంపై ఇరు పక్షాల మధ్య స్పష్టమైన అలాగే లోతైన అభిప్రాయాల మార్పిడి జరిగింది. ఈ విడత సమావేశం నిర్మాణాత్మకంగా జరిగినట్లు ఇరు పక్షాలు పేర్కొన్నాయి, పరస్పర అవగాహన మరింత పెరిగేందుకు ఇది దోహదం చేసింది. ప్రస్తుత ఒప్పందాలు అలాగే ప్రోటోకాల్స్‌కు అనుగుణంగా మిగిలి ఉన్న సమస్యలను కూడా వేగవంతంగా పరిష్కరించుకోవాలని, అదేవిధంగా చర్చలు మరియు సంప్రదింపుల్లో జోరును కొనసాగించేందుకు వారు అంగీకరించారు.

పశ్చిమ సెక్టార్‌లోని ఎల్ఏసీ వెంబడి స్థిరత్వానికి భరోసానిచ్చే విధంగా తమ సమర్థవంతమైన ప్రయత్నాలను కొనసాగించేందుకు అలాగే శాంతి మరియు ప్రశాంతతలను ఉమ్మడిగా పరిరక్షించేందుకు కూడా ఇరు పక్షాలు తాత్కాలికంగా సమ్మతించాయి.

**న్యూఢిల్లీ**

**ఆగస్ట్ 02, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.